

నల్లగొండ

సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

20 మంగళవారం అక్టోబర్ 2026 పేజీలు: 3


## ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



**నల్లగొండ-అక్టోబర్ 19( సత్య నిష్ఠ):** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “చెడుపై మంచి సాధించిన విజయానికి, అధర్మంపై ధర్మం సాధించిన గెలుపునకు ప్రతీకగా జరుపుకునే విజయదశమి పండుగకు మన సంస్కృతి, సంప్రదాయాల్లో విశిష్టమైన స్థానం ఉంది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ, దసరా పండుగలను ప్రజలందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నాను. విజయదశమి ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త ఆశలను, విజయాలను తీసుకురావాలి. జగన్మాత దుర్గాదేవి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని, రైతులు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని, యువతకు ఉజ్వల భవిష్యత్తు లభించాలని, ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలు, సుఖశాంతులతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈ విజయదశమి ప్రతి ఇంటా ఆనందాన్ని నింపాలని కోరుకుంటూ ప్రజలందరికీ మరోసారి దసరా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను” అని తెలిపారు.

## ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు :మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి



**కోదాడ (సత్యనిష్ఠ స్టేట్ బ్యూరో-గౌస్):** విజయదశమి (దసరా) పర్వదినాన్ని పురస్కరించుకుని సూర్యాపేట జిల్లా ప్రజలకు రాష్ట్ర పౌర సరఫరాలు మరియు నీటీ పారుదల శాఖ మాత్యులు నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పండుగ ప్రతి ఇంటా, రైతులలో ఆనందోత్సా హాలను నింపాలని ఆకాంక్షించారు. దృఢమైన సంకల్పం, పట్టుదలతో ముందుకు సాగితే విజయం తప్పక సిద్ధిస్తుందనే స్ఫూర్తిని ఈ పండుగ అందిస్తుందని ఆయన పేర్కొన్నారు. దుర్గాదేవి ఆశీస్సులతో జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, సిరిసంపదలతో జీవించాలని, చేపట్టిన ప్రతి కార్యంలో విజయం సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ విజయదశమి ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త ఆశలు, సానుకూలత, విజయాలను తీసుకురావాలని మంత్రి కోరినారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

- **బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్**



**హైదరాబాద్-అక్టోబర్ 19 (సత్య నిష్ఠ):** తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ విజయదశమి పండుగ సందర్భంగా బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే విజయదశమి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు తీసుకురావాలని ఆకాంక్షించారు. బీసీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని కోరుకున్నారు. ఈ విజయదశమి సందర్భంగా సమాజంలో కులమతాలకు అతీతంగా ప్రజలందరూ ఐక్యత, సోదరభావం, పరస్పర గౌరవంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.సమానత్వం, సామాజిక న్యాయం వెల్లివిరిసి, బీసీలకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో వారి జనాభా దామాషా ప్రకారం వారి వాటా వారికి కల్పించాలన్నారు.

## సిరిపురంలో ఎమ్మెల్యే పద్మావత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**కోదాడ - అక్టోబర్ 19 (సత్యనిష్ఠ)** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం పరిధిలోని నడిగూడెం మండలం సిరిపురం నుండి శ్రీరంగాపురం మరియు వల్లపురం నుండి శ్రీరంగాపురం వరకు బీటీ రోడ్ల నిర్మాణం కొరకు 10 కోట్ల రూపాయలు మంజూరు చేసిన మన కోదాడ నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే పద్మావతి అమ్మగారికి నడిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ తరఫున హృదయపూర్వక ధన్య వాదాలు తెలియ జేసుకుంటు సిరిపురం గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుని మొక్క బిక్షపతి ఆధ్వర్యంలో గౌరవ ఎమ్మెల్యే గారికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు గ్రామ ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు సీనియర్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు దసరా శుభాకాంక్షలు

- **జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**సూర్యాపేట (సత్యనిష్ఠ స్టేట్ బ్యూరో-గౌస్):** విజయదశమి (దసరా) పర్వదినాన్ని పురస్కరించుకుని సూర్యాపేట జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ శు భాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పండుగ ప్రతి ఇంటా ఆనందోత్సాహాలను నింపాలని ఆకాంక్షించారు. దృఢమైన సంకల్పం, పట్టుదలతో ముందుకు సాగితే విజయం తప్పక సిద్ధిస్తుందనే స్ఫూర్తిని ఈ పండుగ అందిస్తుందని పేర్కొన్నారు.దుర్గాదేవి ఆశీస్సులతో జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, సిరిసంపదలతో జీవించాలని, చేపట్టిన ప్రతి కార్యంలో విజయం సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ విజయదశమి ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త ఆశలు, సానుకూలత, విజయాలను తీసుకురావాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కోరినారు.

## 18 ఏళ్లలోపు బాలబాలికల ఫుట్ బాల్ ఎంపిక పరీక్షలకు జిల్లా క్రీడాకారుల ఎంపిక





**నల్గొండ, అక్టోబర్ 19( సత్య నిష్ఠ):** తెలంగాణ ఫుట్ బాల్ సంఘం ఆధ్వర్యంలో త్వరలో నిర్వహించనున్న 18 ఏళ్లలోపు బాలబాలికల రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ ఎంపిక పరీక్షలకు ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులను ఎంపిక చేయనున్నారు. ఈ మేరకు ఉమ్మడి నల్గొండ జిల్లా ఫుట్ బాల్ సంఘం అధ్యక్షులు బండారు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి బొమ్మపాల గిరిబాబు ఒక ప్రకటన విడుదల చేశారు. 01-01-2009 నుండి 31-12-2011 మధ్య జన్మించిన ఆసక్తి కలిగిన క్రీడాకారులు తమ ఆధార్ పత్రం, పుట్టిన తేదీ ధృవీకరణ పత్రం వివరాలను 8247045667, 9989714506 అనే చరవాణి సంఖ్యలకు పంపించాలని కోరారు. అర్హులైన క్రీడాకారులను ఎంపిక చేసి రాష్ట్రస్థాయి శిక్షణ శిబిరానికి పంపనున్నట్లు తెలిపారు. జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయులు, ఫుట్ బాల్ శిక్షకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజ.. ఘనంగా అన్నదానం



సత్యనిష్ట ఆర్‌సి హుజుర్నగర్ గరిడేపల్లి: మండల కేంద్రం అయినా గరిడేపల్లి లో విజయ గణపతి యూత్ కమిటీ ఆధ్వర్యంలోసోమవారం మహా అన్నదాన కార్యక్రమన్ని గ్రామ సర్పంచ్ శ్రీమతి మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య, పాల్గొని ప్రారంభించారు ఈ సందర్బంగా వారు మాట్లడుతూ అమ్మవారి కి ప్రత్యేక పూజలు, నిర్వహించి గ్రామ ప్రజలు సుఖసంతోషాలు,ఆయురారో గ్యాలు,పాడిపంటల సమృద్ధి కోసం ప్రార్థించారు. అమ్మవారి కృపతో గ్రామం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ భక్తులు పూజల్లో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలను అందించారు భక్తి, సేవాభావం,సామాజిక ఐక్యతను చాటుతూ విజయ గణపతి యూత్ కమిటీ నిర్వహించిన కార్యక్రమం గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపింది ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి, పైడిమర్రి రంగనాథ్, పెండెం శ్రీనివాస్ గౌడ్, బండ నర్సిరెడ్డి, ప్రత్యేక ఆహ్వానితులు స్థానిక ఎస్సై బత్తిని శ్రీకాంత్ గౌడ్ కమిటీ సభ్యులు,గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకనకదుర్గ ఆలయం నందు అన్నదానం



విఆర్ పురం-సత్యనిష్ఠ : పోలవరం జిల్లా విఆర్ పురం మండలం చిన్నమట్టపల్లి గ్రామంలో సోడే తమ్మయ్య గుంపులో ఆదివారం శరన్నవ రాత్రి ఉత్సవాల భాగంగా యూత్ కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు దసరా ఉత్సవాలలో భాగంగా గ్రామంలో బతకమ్మ ఘనంగా నిర్వహించారు మహిళలు ముందుగా మండల ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ సంప్రదాయాలకు ప్రతికగా నిలిచే బతకమ్మ వేడుకలను మహిళలు భక్తి శ్రద్దలతో ఉత్సహంగా నిర్వహించారు. రంగురంగు పూలతో బతకమ్మలను పేర్చి సంప్రదాయ పాటలు పడుతూ ఆటపాటలతో డీజే డ్యాన్స్ లతో సందడి చేశారు అన్నదాన కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని శ్రీ కనక దుర్గ అమ్మ వారి తీర్ధ ప్రసాదాలు స్వికరించారు ఈ కార్యక్రమంలో సోడే తమ్మయ్య పటేల్ సోడే జోగారావు చిన్న పటేల్ సోడే నాగేశ్వ రావు సోడే ప్రసాద్ పండా రాత్తయ్య లాలయ్య రామారావు మోహన్ రావు పూసం లక్ష్మయ్య ముత్తయ్య గంగా చిట్టీ సావిత్రి రాధ సోడే సునీత లాలమ్మా దుర్గ భద్రమ్మ సీతమ్మ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో అదనపు కోతలు నిలిపివేయాలి

- **ధాన్యం తూకంలో అదనపు కోతలు ఆపాలి.**
- **ధాన్యంలో అదనపు కేజీలు, టన్నుల కటింగ్స్, ఎగుమతి ఛార్జీల, నిలిపివేయాలని డిమాండ్.**

**కోదాడ – అక్టోబర్ 19 (సత్యనిష్ట):** కోదాడ ఆర్డీవో కార్యాలయం లో సోమవారం ఆర్డీవో సూర్య నారాయణ అధ్యక్షతన వానాకాలం ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి రైస్ మిల్లర్స్ అసోసియేషన్, కమిషన్ ఏజెంట్లు మరియు రైతు సంఘాల నాయకుల సమన్వయ సమావేశం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షులు బోల్లు ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ధాన్యం తూకంలో జరుగుతున్న కోతలపై నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. బోరాల ద్వారా ధాన్యం తెచ్చినప్పుడు 70 కేజీల చొప్పున కోతలు, మరల



టన్నులలో కోతలు కోయడాన్ని ఆపాలని కోరారు. ఏజెంట్లు బస్తాకు రెండు కేజీలు కట్ చేయడం మాను కోవాలని, మిల్లు వే బ్రిడ్జి లకు బదులుగా రైతులు కోరుకున్న చోట లేదా మార్కెట్ ఆధ్వర్యంలో వే బ్రిడ్జిలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఎగుమతి, దిగుమతి చార్జీలు కూడా రైతుల వద్ద నుండి వసూలు చేయ కుండా చూడాలన్నారు.రైతు సంఘాల నాయకులు లేవనెత్తిన డిమాండ్లపై ఆర్డీవో సానుకూలంగా స్పందించి, త్వరలో మరో మారు సమావేశం నిర్వహించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఓరుగంటి బ్రహ్మం, సెక్రటరీ కొత్త బ్రహ్మయ్య, ఏఐకేఎంఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వక్కవంతుల కోటేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బోల్లు ప్రసాద్, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు మేదరమట్ల వెంకటేశ్వరరావు, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు దొడ్డ వెంకటయ్య, నల్లూరి వెంకటేశ్వర్లు, వక్కవంతుల నరసింహారావు, ఉదయగిరి, కోటగిరి వెంకట నారాయణ కాన్వాసింగ్ అధ్యక్షులు అర్వపల్లి హనుమంత రావు, గట్ల కోటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మికుల వారధి-పోరాటాల రధ సారధి

- **బెల్లంకొండ వెంకటేశ్వర్లు**

**కోదాడ – అక్టోబర్ 19 (సత్యనిష్ట)** కల్లుగీత కార్మిక సంఘం 69వ వార్షికోత్సవాలు సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం రత్నవరం గ్రామం లోజరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు పాల్గొని ప్రసంగించారు. కేజీకేఎస్ 69 వ వార్షికోత్సవాలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. ముందుగా సంఘం జెండాను సంఘం సీనియర్ నాయకులు మిర్యాల గురవయ్య ఆవిష్కరించారు. కల్లుగీత కార్మిక సంఘం కల్లుగీత కార్మికుల కొరకు సారధిగా–వారధిగా –రథసారథి గా మొదటి నుండి సమరశీల పోరాటశీ చేస్తుందని కల్లుగీత కార్మికుల హక్కుల కొరకు సమరశీల పోరాటాలు చేయాలన్నారు. అట్లాగే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళిక లో గీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ
50 సంవత్సరాలు నిండిన గీత కార్మికులు రాష్ట్రంలో 37 వేల, 381 మంది కొత్తగా దరఖాస్తు చేసుకున్నారు. వీరందరికీ ఎటువంటి షరతులు లేకుండా వృత్తి పెన్షన్ ఇవ్వాలని, ఎన్నికల ప్రణాళికలో ప్రకటించినట్లు గీత కార్మికుల అందరికీ ద్విచక్ర వాహనాలు ఇస్తామని, కల్లుగీత వృత్తిలో ఆధునీకరణ ఈ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసి చూపాలని. చెట్ల పెంపకానికి సొసైటీకి ఐదు ఎకరాల భూమి ఇవ్వాలని, నందనంలోని నీరా తాటి, ఈత ఉత్పత్తుల ప్రాజెక్టు వెంటనే ప్రారంభించాలని, పెన్షన్ 4వేలు ఎక్సిగ్రేషియా పది లక్షలకు పెంచాలని, సూర్యా పేట జిల్లా కేంద్రాశీలో



తాటి, ఈత, ఉత్పత్తులను ఏర్పాటు చేసి, గౌడ నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించాలని, డిమాండ్ చేశారు. ఇంకా రాష్ట్రంలోని గీత కార్మికుల సమస్యలు, పరిష్కరించాలని, ప్రకృతి సంపదను కాపాడాలని అన్నారు. ఈ సమాజంలో రోజు రోజుకు అనేక మార్పులు జరుగుతున్నాయని కల్లుగీత వృత్తిలో కూడా ఆధునీకరణ తీసుకు రావాలని అందుకు ప్రభుత్వాలు పూను కోవాలన్నారు. రాష్ట్రంలో కోటి తాటి, ఈత చెట్ల సంపద ఉన్నదని ఐదు లక్షల కుటుంబాలు ఆధార పడి జీవిస్తున్నాయన్నారు. ప్రకృతి పానీయం కల్లు, నీరా ఆరోగ్యానికి ఎంతో మంచిదని, తాటి ఈత చెట్ల ద్వారా అనేక ఉత్పత్తులు తయారు చేయవచ్చని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీరి అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని డిమాండ్ చేశారు. నాటి నుండి నేటి వరకు అనేక హక్కులు సంఘం ద్వారా సాధించు కున్నామన్నారు. సొసైటీలు, గీచే వానికే చెట్టు పథకం, పెన్షన్, ఎక్సిగ్రేషియా, చెట్ల పెంపకానికి భూమి, నీరా కేఫ్, ప్రమాద నివారణకు సేఫ్టీ కిట్టు లాంటి కొన్ని సమస్యలు సాధించుకున్నామన్నారు. కల్లుగీత కార్మికుల కష్టాలను సమస్యలను పరిష్కారం చేయడానికి కల్లుగీత కార్మిక సంఘం రాజకీయ పార్టీల కతీతంగా పోరాటం చేస్తుందని అన్నారు. సంఘం సీనియర్ నాయకులు పోలంపల్లి వీరబాబు, కాసాని శ్రీనివాస రావు, పోలంపల్లి వెంకటేశ్వర్లు, వి ఎల్ ఎన్ గౌడ్, ఎరగాని లింగయ్య లు మాట్లాడరూ, వృత్తి చేసే వారందరికీ కంఠమయ రక్ష సేఫ్టీ కిట్ ఇవ్వాలని, తాటి చెట్ల పైనుండి పడిన వారికి మెడికల్ బోర్డు సర్టిఫికెట్ ఎలాంటి అవినీతికి తావు లేకుండా ఇవ్వాలని, తాడిచెట్లు నరికిన వారిపై కఠిన మైన చర్య తీసు కోవాలని, అర్హత కలిగిన గీత కార్మికులకు సభ్యత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పెండింగ్ ఎక్స్లేషియాలను విడుదల చేయాలని రోడ్డు వెడల్పు కార్యక్రమంలో తాటి ,ఈత చెట్లు నష్టపోయిన సొసైటీలకు, గీత కార్మికులకు నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దాట్ల నాగేశ్వరరావు మిరియాల శీను గుడిపూడి వెంకటేశ్వర్లు పోలంపల్లి నరసింహరావు, పోలంపల్లి రాజు, ఎరగాని వీరబాబు, బెల్లంకొండ లింగయ్య, మిర్యాల గురుస్వామి, మొక్క ఉపేందర్, పోలంపల్లి శ్రీకాంత్, కొంపల్లి శంకర్, గుడిపూడి శ్రీను, మండవ వెంకటేశ్వర్లు, బొల్లెపల్లి రాముడు, అధిక సంఖ్యలో గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడాకారుల్లో నైపుణ్యాన్ని వెలికితీయడమే చేయూత ఫౌండేషన్ లక్ష్యం

- **ఉమ్మడి నల్లగొండ జిల్లా కబడ్డీ పోటీలు ప్రారంభం**
- **మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**




**కోదాడ - అక్టోబర్ 19, (సత్యనిష్ట)** గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి, వారికి తగిన ప్రోత్సాహం అందించడమే చేయూత ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. సోమవారం నడిగూడెం మండల కేంద్రం లోని కొల్లు పాపయ్య చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించే ఉమ్మడి నల్లగొండ జిల్లా కబడ్డీ పోటీలను ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించి. మాట్లాడారు. ఈ సందర్భంగా క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపేందుకు మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ స్వయంగా కబడ్డీ ఆడి వారిని ప్రోత్సహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడల ద్వారా క్రీడాకారులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువత తమ క్రీడా నైపుణ్యాల ను మెరుగు పరుచుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం కబడ్డీ పోటీల నిర్వహణకు సహకరించిన దాతలను, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌ను చేయూత ఫౌండేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సోమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి టిఎస్ ఏ స్టేట్ ప్రెసిడెంట్ నలమాధ శ్రీకాంత్ యాదవ్ ఆర్ స్కోర్ ఫౌండేషన్ సభ్యులు చిత్తలూరి అనిల్ మండల సమన్వయ సమితి సభ్యులు అనంతుల ఆంజనేయులు, గ్రామ శాఖ అధ్యక్షుడు భువనగిరి ఉపేందర్, గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి కాసాని సతీష్, వార్డు సభ్యురాలు దున్న మనీషా, బీఆర్ఎస్ నాయకులు, మాజీ ఉప సర్పంచ్ అనంతుల మహేష్, పోలంపల్లి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిటిసి నల్లమాద నారాయణ రావు, మేకల గంగరాజు, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు ఎస్కే జలీల్, ఎండీ రఫీ, మౌలానా, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు, చేయూత ఫౌండేషన్ సభ్యులు మేకల వీరబాబు, మేకల సాయి, శనగని కరుణాకర్, శ్రీరాముల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండలో జరిగే ఎఐకెఎస్ 36వ జాతీయ మహాసభల బెలూన్స్ ఆవిష్కరణ

**నల్గొండ, అక్టోబర్ 19( సత్య నిష్ఠ):** నవంబర్ 15 నుండి 18 వరకు నల్లగొండ పట్టణంలో జరిగే అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్) 36వ అఖిల భారత మహాసభల బెలూన్స్ ను ఆహ్వాన సంఘం అధ్యక్షులు, ఎఐకెఎస్ కేంద్ర కమిటి సభ్యులు, మాజీ ఎమఎలఎ జూలకంటి రంగారెడ్డి లు ఆవిష్కరించారు. నల్లగొండ లోని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఎఐకెఎస్ జాతీయ మహాసభల బెలూన్స్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగాఆ 1.58 కోట్లకుపైగా సభ్యులతో ప్రపంచంలోనే అతిపెద్ద రైతాంగ ఉద్యమ సంస్థ అఖిల భారత కిసాన్ సభ. సామ్రాజ్యవాదం, భూస్వామ్యానికి వ్యతిరేకంగా సాగించిన ప్రతిఘటన వారసత్వాన్ని తెలంగాణ, తెభాగా, వర్లీ ఆదివాసీ, పున్నప్రవయలార్, సుర్మాలోయ రైతుల పోరాటాల చైతన్యదీప్తిని నేటికీ ముందుకు తీసుకువెళ్తోంది. ఆ పోరాటాల స్ఫూర్తితో నయ ఉదారవాద ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలను నిర్మిస్తూ అనునిత్యం రైతులకు అండగా నిలుస్తుంది.




అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్) 36వ అఖిల భారత మహాసభలు నవంబర్ 15 నుండి 18 వరకు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట కేంద్రమైన నల్లగొండలో జరుగుతున్నాయి. మహాసభ ప్రారంభం సందర్భంగా నల్గొండలో నవంబర్ 15న లక్ష మందితో రైతులతో భారీ ప్రదర్శన, అనంతరం బహిరంగసభ ఉంటుంది. ఈ మహాసభకు దేశం నలుమలల నుంచి 850 మందికిపైగా ప్రతినిధులు, పరిశీలకులు, నాయకులు హాజరుకానున్నారు. దేశానికి అన్నం పెట్టే రైతులు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచే శ్రమజీవులు నేడు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారు. ఒకవైపు కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా సాగుతున్న ఆర్థిక విధానాలు, మరోవైపు మతతత్వ రాజకీయాలు ప్రజల ఐక్యతను దెబ్బతీస్తున్నాయి. 2014లో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం 12 ఏళ్ల పాలనలో రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్న హామీని నెరవేర్చలేకపోయింది. వ్యవసాయ సంక్షోభానికి శాశ్వత పరిష్కారం చూపడంలోనూ విఫలమైంది. వ్యవసాయ సంక్షోభానికి కార్పొరేట్ అనుకూల విధానాలు, అసమాన మార్కెట్ వ్యవస్థ, బలహీనమైన సామాజిక భద్రత, ప్రకృతి వైపరీత్యాలు పరస్పరం కారణమవుతున్నాయి. వీటిని ఎదుర్కొనేందుకు రైతులు, వ్యవసాయ కార్మికులు, కౌలురైతులు, గిరిజనులు, మహిళా రైతులు ఐక్యంగా ఉద్యమించాలి. మతం, కులం పేరుతో ప్రజలను విభజించే శక్తులకు బదులుగా జీవనోపాధి, భూమి, ఉపాధి, ఆహార భద్రత వంటి మౌలిక సమస్యలపై ప్రజలు సంఘటితం కావాలి. రైతుకు గిట్టుబాటు ధర, వ్యవసాయ కార్మికుడికి కనీస వేతనం, గ్రామీణ పేదలకు ఉపాధి, భూమిలేనివారికి భద్రత కల్పించడం ప్రభుత్వాల ప్రాథమిక బాధ్యత. అన్నదాతను కాపాడటం అంటే దేశాన్ని కాపాడటమే. శ్రమజీవుల హక్కులను పరిరక్షించకుండా సమానత్వంతో కూడిన అభివృద్ధి సాధ్యం కాదు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, వీరపల్లి వెంకటేశ్వర్లు, తుమ్మల వీరారెడ్డి, కందాల ప్రమీల, నారీ ఐలయ్య, డబ్బికర్ మల్లేష్, పాలడుగు నాగార్జున, పాలడుగు ప్రభావతి, చిన్నపాక లక్ష్మీనారాయణ, ఎండి సలీం, దండంపెల్లి సత్తయ్య, పుచ్చకాయలు నర్సిరెడ్డి, మల్లం మహేష్, నలపరాజు సైదులు, తుమ్మల పద్మ, ఖమ్మంపాటి శంకర్, అకరం నరేష్, అవుట రవీందర్, పరిపూర్ణ చారి, భీమగాని గణేష్, కన్నకంటి సత్యనారాయణ చారి, ప్రభాకర్, చిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, సర్దార్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల రాయినిగూడెంలో ఘనంగా కనకదుర్గా దేవి పూజలు

**శాలిగౌరారం-అక్టోబర్ 19(సత్యనిష్ఠ):** శాలిగౌరారం మండలం తిరుమల రాయినిగూడెం గ్రామంలో శ్రీ కనకదుర్గా దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మహిషాసుర మర్దిని అవతారాన్ని పురస్కరించుకొని గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గా దేవి మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఉమ్మడి నల్లగొండ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చింతకాయల పుల్లయ్య, పార్వతి దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా చింతకాయల పుల్లయ్య మాట్లాడుతూ, గ్రామంలో 13వ ఏట కనకదుర్గా దేవి నవరాత్రి ఉత్సవాలను నిర్వహించడం సంతోషంగా ఉందని, అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో



గ్రామ ఉప సర్పంచ్ వడ్లకొండ వెంకన్న, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు వడ్లకొండ లింగయ్య, ప్రధాన కార్యదర్శి బండ సతీష్, కార్యవర్గ సభ్యులు నూతి సత్యనారాయణ, చింతకాయల ఉపేందర్, వడ్లకొండ రామకృష్ణ, నోముల సత్తయ్య, వాడపల్లి శివరాజు, నూతి నాగరాజు, తరాల సైదులు, నిమ్మరబోయిన ఉపేందర్, వడ్లకొండ నగేష్, వడ్లకొండ సోమ నరసయ్య, వడ్లకొండ శ్రీను, బోళ్ల నాగయ్య, అమ్మవారి మాలధారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.